- రూ.1910 పెరిగిన బంగారం ధర
- ఇండస్‌ఇండ్ బ్యాంకులో మోసం
- వక్ఫ్ ఇస్లాంలో భాగం కాదు: కేంద్రం
- భారత బృందం విదేశీ పర్యటన షురూ
- దుబాయ్ బంగారంపై భారత్ ఆంక్షలు

లోపలి పేజీల్లో...



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 22.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 347 ‖ వెల (Price) రూ.6.50 | హనుమత్ జయంతి

గురువారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-43. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: దశమి రాత్రి 1-12 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర సాయంత్రం 5-47 వరకు. వర్జ్యం: రాత్రి 2-40 నుంచి తెల్లవారుజామున 4-09 వరకు. రాహుకాలం: పగలు 1-50 నుంచి పగలు 3-27 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-02 నుంచి ఉదయం 10-54 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-14 నుంచి సాయంత్రం 4-06 వరకు. అమృతకాలం: ఉదయం 10-10 నుంచి ఉదయం 11-42 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline





## సోనియా, రాహుల్‌ది ఆర్థిక నేరమే!

- రూ.142 కోట్ల అనుచిత లబ్ధి పొందారు: ఈడీ
- ఇది ముమ్మాటికీ మనీ లాండరింగ్ కిందికే వస్తుంది
- 'నేషనల్ హెరాల్డ్' కేసులో ఈడీ

› 7

## కాళేశ్వరం: ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మకం

## పాలమూరు: సీబీఐ దర్యాప్తు అక్కర్లేదు



### ఇది దేశ అత్యున్నత న్యాయస్థానం మాట

# కాళేశ్వరం అద్భుతం: సుప్రీం

## ఆ ప్రాజెక్టుతో తెలంగాణ సాగు ముఖచిత్రం మారింది

## పాలమూరులో అవినీతి లేదు.. సీబీఐ దర్యాప్తు అక్కర్లేదు

## జస్టిస్ సతీశ్‌చంద్రశర్మ, జస్టిస్ నాగరత్న బెంచ్ స్పష్టీకరణ

'కాళేశ్వరం కుప్పకూలింది.. ఎకరా కూడా సాగులోకి రాలేదు.. లక్ష కోట్లు వృథా అయ్యాయి... ఇందులో పెద్ద స్కాం జరిగింది.. విచారణ కమిషన్ నిగ్గు తేలుస్తుంది' అంటూ ఎన్నికలకు ముందు నుంచీ నిన్నటి దాకా చిల్లర కూతలు కూస్తున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యులకు, కమిషన్లు, విచారణ అంటూ హడావుడి చేస్తున్న రేవంత్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు సాక్షిగా చెంపపెట్టులాంటి జవాబు లభించింది. ప్రాంత ప్రయోజనాలను, ప్రాజెక్టులను రాజకీయం చేస్తున్న దుర్నీతి ఎంత మాత్రం తగదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రాజెక్టులు ప్రజా ప్రయోజనాల కోసం చేపడతారని, తెలంగాణలో అలా చేపట్టిన ప్రాజెక్టులతో ఎంతో అభివృద్ధి సాధ్యమైందని సుప్రీం కోర్టు ప్రశంసించింది.

- కాళేశ్వరంతో వేలాది ఎకరాల్లో పంటలు పండుతున్నయ్
- విస్తృత ప్రజాప్రయోజనాల కోసమే ప్రాజెక్టుల నిర్మాణం
- వాటిపై అర్థంపర్థం లేని ఆరోపణలు చేయడం సరికాదు
- 'పాలమూరు'పై సీబీఐ దర్యాప్తునకు సుప్రీం నిరాకరణ
- నాగం జనార్దన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి నిర్మించిన రెండు భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులపై కొన్నాళ్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి.. కమిషన్ల పేరిట హడావుడి చేస్తున్న వారికి దేశ సర్వోన్నత న్యాయస్థానం దిమ్మతిరిగేలా జవాబిచ్చింది. విస్తృత ప్రజాప్రయోజనాల కోసం ప్రభుత్వాలు ప్రాజెక్టులను చేపడుతాయని, వాటిపై అర్థంపర్థం లేని ఆరోపణలు › 3వ పేజీలో



**• ఇలా కేసులు వేయడం సరికాదు**

ఏదో ఒక సాకు చూపుతూ ఇలా పిటిషన్లు దాఖలు చేయడం సరికాదు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు కొన్ని ప్రాజెక్టులు చేపడుతాయి. అందులోభాగంగానే తెలంగాణలో కొన్ని ప్రాజెక్టులు నిర్మించారు. తెలంగాణలో ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కాళేశ్వరం నిర్మించారు. దీనివల్ల కొన్ని వేల ఎకరాల్లో సాగు జరుగుతున్నది. తెలంగాణ వరి ధాన్యం సాగులో ఎంతో పురోభివృద్ధి సాధించింది.

**జస్టిస్ సతీశ్ చంద్రశర్మ**



**• వీటిని విచారించాల్సిన పనిలేదు**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అవినీతి జరిగిందనేందుకు ఎలాంటి ఆధారాల్లేవు. అలాంటి పిటిషన్లను విచారించే అవసరం కూడా లేదు. ఇందులో హైకోర్టు అన్ని విషయాలను పరిశీలించే తీర్పు ఇచ్చింది. మళ్లీ అందులో జోక్యం చేసుకునే అవసరం లేదు. ఈ అంశంపై కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఇచ్చిన నివేదిక కూడా చాలా విషయాలపై స్పష్టతనిచ్చింది.

**జస్టిస్ నాగరత్న**



## కాంగ్రెస్ కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కమిషన్!

- అందుకే విచారణ, నోటీసులు అంటూ సర్కారు డ్రామా
- కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు, పర్సంటేజీల పరిపాలన
- కాంగ్రెస్ కమీషన్ల కక్కుర్తి వల్లే కుప్పకూలిన ఎస్‌ఎల్‌బీసీ
- 3 నెలలు దాటినా కనీసం శవాలనైనా వెలికి తీయలేదు
- టన్నెల్ ప్రమాదానికి బాధ్యులెవరు? వారిపై చర్యలేవి?
- నిప్పులు చెరిగిన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణను ఎండబెట్టి, ఆంధ్రకు నీళ్లు తీసుకెళ్లే కుట్ర
- ఇదే రేవంత్ కుట్ర.. అందుకే కేసీఆర్‌కు నోటీసు: గంగుల
- ముఖ్యమంత్రివి డైవర్షన్ పాలిటిక్స్: శ్రీనివాస్ గౌడ్
- పరిపాలన చేతకాక నోటీసులు: సత్యవతి రాథోడ్
- దురుద్దేశంతోనే నోటీసులు జారీ చేశారు: వద్దిరాజు
- కేసీఆర్‌పై కక్ష సాధింపు చర్యలే ఇవి: పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- కేసీఆర్ బద్నాం చేయాలని కుతంత్రాలు: పోచంపల్లి

### ధర్మమే గెలుస్తుంది

కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టుగా చూపే ప్రచారం చేస్తూ కుట్రలకు తెరలేపినయ్. ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసు. దేశంలోని చట్టాలు, న్యాయవ్యవస్థ మీద మాకు సంపూర్ణ నమ్మకం ఉన్నది. మీరు ఎన్ని నోటీసులిచ్చినా, డ్రామాలు చేసినా ముమ్మాటికీ న్యాయం, ధర్మం గెలుస్తయి.

-కేటీఆర్

› 2

# తెలంగాణ కన్నీటి పాట.. ఏపీ-కేంద్రం జలకాలాట!




### గోదావరి తరలింపునకు రంగంలోకి మోదీ సర్కార్!

### పోలవరంపై 28న నలుగురు సీఎంలతో సమావేశం

### శరవేగంగా పోలవరం పూర్తికి ప్రధానమంత్రి వీడియో కాన్ఫరెన్స్

› 3

**తెలంగాణను ఎండబెట్టి.. గోదారిని కొల్లగొట్టి!- 2**

- తొలిసారి ఒక సాగునీటి ప్రాజెక్టుపై ప్రధాని స్థాయిలో ప్రత్యేక చొరవ
- వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తమిళనాడు అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలు
- ఈలోపే గోదావరి-బనకచర్ల-కావేరి ప్రాజెక్టును పట్టాలెక్కించే యత్నం
- జాతీయ ప్రాజెక్టులు రెండింటికి ట్రిబ్యునల్‌లో కేటాయింపులకు చాన్స్
- అదే సమయంలో తెలంగాణ పరిధిలో తగ్గిన గోదావరి నీటి వినియోగం
- రేవంత్ సర్కారు తీరుతో మరో ఏడాదిదాకా మేడిగడ్డ రిపేరు లేనట్టే
- ట్రిబ్యునల్ ముందు దీనిని ఏపీ అవకాశంగా మలుచుకునే ప్రమాదం

## రైతుబీమాకూ సర్కారు ధోకా!

- ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించని ప్రభుత్వం
- ఇంకా రూ.100 కోట్లకు పైగా బకాయిలు
- పరిహారం నిలిపివేసిన జీవిత బీమా సంస్థ

హైదరాబాద్, మే 21(నమస్తే తెలంగాణ)/షాబాద్: ఇప్పటికే రైతుభరోసాకు ఎగనామం పెట్టిన కాంగ్రెస్ సర్కారు ఇప్పుడు రైతుబీమాకు కూడా ధోకా ఇచ్చింది. ప్రభుత్వం రైతుల తరఫున ఎల్‌ఐసీకి చెల్లించాల్సిన బీమా ప్రీమియంను సకాలంలో చెల్లించడం లేదు. ఫిబ్రవరిలో చెల్లించాల్సిన ప్రీమియంను ప్రభుత్వం ఇంకా చెల్లించకపోవడంతో ఎల్‌ఐసీ › 10వ పేజీలో

### 27న ఆటోవాలా ఆకలి కేక

**ధర్నాచౌక్‌లో భారీ సభకు సమాయత్తం**

› 6

### గురుకుల బాలికపై లైంగికదాడి!

**కీచక లెక్చరర్‌పై పోక్సో కేసు.. జగిత్యాల జిల్లాలో దారుణం**







# నంబాల కాల్చివేత

## 27 మంది నక్సల్స్ ఎన్‌కౌంటర్

**ఎదురుకాల్పుల్లో డీఆర్‌జీ జవాన్ కూడా మృతి**







మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు

## ఛత్తీస్‌గఢ్ అడవుల్లో భీకర కాల్పులు

## మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్

- నక్సల్ ఉద్యమ చరిత్రలోనే ఇంతటి నేత ఎదురుకాల్పుల్లో చనిపోవడం ఇదే తొలిసారి..
- ముగిసిన 50 ఏండ్ల ప్రస్థానం.. భద్రతా దళాలను చూసి గర్విస్తున్నా: ప్రధాని మోదీ
- ఇది చారిత్రక విజయం: అమిత్ షా.. న్యాయ విచారణ జరిపించాలి : డీ రాజా


కొత్తగూడెం ప్రగతి మైదాన్, మే 21: ఛత్తీస్‌గఢ్‌లో మరో భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యుడు, కేంద్ర మిలిటరీ కమిషన్ సభ్యుడు నంబాల కేశవరావు మృతిచెందారు. ఆయనతో సహా 27 మంది ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కాల్పుల్లో డీఆర్‌జీ జవాన్‌తో పాటు మరో సభ్యుడు మృతిచెందగా.. మరికొందరు జవాన్లు గాయపడ్డారు. ఈ ఎన్‌కౌంటర్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణ్‌పూర్-దంతేవాడ-బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో బుధవారం చోటు చేసుకున్నది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది. నారాయణ్‌పూర్-దంతేవాడ-బీజాపూర్ జిల్లాల సరిహద్దు మాడ్ ఏరియాలోని అబూజ్‌మాడ్ అడవుల్లో మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేతలు ఉన్నట్టు పోలీస్ అధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో మూడు జిల్లాలకు చెందిన సుమారు 500 మంది డీఆర్‌జీ సాయుధ బలగాలు › 7వ పేజీలో

## పలుచోట్ల జోరుగా వానలు

### తడిసిన ధాన్యం.. అన్నదాత ఆగం

- రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే మగ్గుతున్న వడ్లు
- రైతుకు శాపంగా మారిన రేవంత్ సర్కారు నిర్లక్ష్యం
- 130 లక్షల టన్నుల దిగుబడి..కొన్నది 56 లక్షల టన్నులే
- ఆరుగాలం కష్టం నీళ్లపాలు.. లబోదిబోమంటున్న అన్నదాతలు

› 5




### తలసరి జీఎస్‌వీఏలో దేశంలోనే నం.1

# కేసీఆర్ పాలనలో.. తెలంగాణకు 'వ్యాల్యూ'!

### 9 ఏండ్లలో రెట్టింపు కంటే ఎక్కువ వృద్ధి

- జీఎస్‌వీఏ వృద్ధిలో జాతీయ సగటు కంటే ఎక్కువ
- 2014లో 9వ స్థానానికి పరిమితమైన రాష్ట్రం
- 2023-24లో దేశంలోనే అగ్రస్థానానికి చేరిక
- ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే టాప్ ప్లేస్‌లో రాష్ట్రం
- ఐసీఆర్‌ఏ-2025 తాజా నివేదిక గణాంకాల్లో వెల్లడి

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ పాలనలో తెలంగాణలో జరిగిన ఆర్థిక జైత్ర యాత్రను ఐసీఆర్‌ఏ (ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ) సంస్థ కండ్లముందు నిలిపింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని దాచిపెట్టి అప్పులను బూచిగా చూపేడుతూ రాష్ట్రం దివాలా తీసిందంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రచారమంతా తప్పేనని మరోసారి రుజువైంది. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఆర్థిక రంగంలో తెలంగాణ కొత్త శిఖరాలకు చేరిందని మరో నివేదిక › 5వ పేజీలో